RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

బాసర సరస్వతీ ఆలయంలో భారీ చోరీ: 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 145 | జూన్ 24 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 145 | JUN 24 Wednesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## అమెరికా సెనేటర్ల ఘాటు వ్యాఖ్యలు

### పాకిస్థాన్, ఖతార్‌లను నమ్మలేం, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీరుపై విమర్శలు

**వాషింగ్‌టన్ జనసంఘర్షణ**
మెరికా-ఇరాన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్, ఖతార్ దేశాలపై అమెరికాకు చెందిన ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు రిక్ స్కాట్, టిమ్ షీహీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పించి, గ్లోబల్ టెర్రరిజానికి ఊతమిచ్చిన సుదీర్ఘ నల్లటి చరిత్ర ఆ దేశాలకు ఉందంటూ వారు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల స్విట్జర్లాండ్‌లో జరిగిన ఇరాన్ శాంతి చర్చల సాంకేతిక సమావేశంలో భాగంగా పాకిస్థాన్, ఖతార్ నాయకులతో భేటీ అయిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. 'మేము పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నాం' అంటూ చేసిన వ్యాఖ్యలను ఈ ఇద్దరు సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చర్చల్లో పాకిస్థాన్, ఖతార్‌లను నిష్పక్షపాత మధ్యవర్తులుగా చూడటం ఎంతమాత్రం సమంజసం కాదని సెనేటర్ రిక్ స్కాట్ తేల్చి చెప్పారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), సౌదీ అరేబియాలు మాత్రమే వాషింగ్టన్‌కు నిజమైన నమ్మకమైన మిత్రదేశాలని, భవిష్యత్తు చర్చల్లో ఆయా దేశాలను కూడా భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. అర్థవంతమైన శాంతిని సాధించడం కంటే ఇరాన్ దశాబ్దాల నాటి ఉగ్రవాద ప్రచారాన్ని

➤ మిగతా 2వ పేజీలో..

## హర్మ్యూజ్ జలసంధిపై పట్టు కోసం ఇరాన్ పట్టుదల

### అమెరికాను ఎప్పటికీ నమ్మబోమన్న స్పీకర్ ఘాలిబఫ్

**టెహ్రాన్ జనసంఘర్షణ**
పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు అంతర్జాతీయంగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, వ్యూహాత్మక హర్మ్యూజ్ జలసంధి నియంత్రణపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ జలసంధి నిర్వహణ బాధ్యతలను పూర్తిగా ఇరానే చూసుకుంటుందని

➤ మిగతా 2వ పేజీలో..



## ఘనంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

### మమ్ముట్టి, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లకు అత్యున్నత పురస్కారాలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దేశ రాజధాని న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో దేశానికి విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందజేశారు. ఈ విడత బహూకరణలో భాగంగా మొత్తం ఇద్దరికి పద్మవిభూషణ్, ఏడుగురికి పద్మభూషణ్, 56 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రధానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు దిగ్గజాలు ఈ వేడుకలో గౌరవాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి.నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్‌ను స్వీకరించారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టి, గాయని అల్కా యాగ్నిక్‌లతో పాటు ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఈ వేడుకలో ప్రత్యేక గుర్తింపు లభించింది. సీనియర్ నటులు మాగంటి మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను స్వీకరించారు. వీరితో పాటు బహుభాషా నటుడు ఆర్. మాధవన్, భారత క్రికెట్ జట్టు స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కూడా పద్మశ్రీ అవార్డులను అందుకున్న వారిలో ఉన్నారు. దేశ ప్రగతికి, సమాజ వికాసానికి తమ వంతు కృషి చేసిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మ పురస్కారాలను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొత్తం 131 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా, తొలి విడతలో ఇప్పటికే 66 మందికి పురస్కారాలు అందజేశారు. మిగిలిన 65

➤ మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

### కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు సఫలం



**హైదరాబాద్ జనసంఘర్షణ**
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ, భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న ప్రధాన ఆటంకాలన్నీ ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శి, సిఎస్ కె. రామకృష్ణారావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో కీలక పురోగతి లభించి, అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు

➤ మిగతా 2వ పేజీలో..

## పరవాడ ఫార్మాసిటీలో భారీ అగ్నిప్రమాదం

### ఇద్దరు కార్మికులు మృతి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

**అనకాపల్లి జనసంఘర్షణ**
అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ఫార్మాసిటీలోని ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ పరిశ్రమ 'దక్షిణ్ ఎనర్జీ'లో ప్రమాదవశాత్తూ

➤ మిగతా 2వ పేజీలో..



## ఆయిల్‌పామ్ దిగుమతి సుంకం 44 శాతానికి పెంచాలని విజ్ఞప్తి

### ఢిల్లీలో మంత్రుల పర్యటన

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం మంగళవారం న్యూఢిల్లీలో పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రానికి సంబంధించిన కీలక వ్యవసాయ డిమాండ్లు, పెండింగ్ సమస్యలపై విస్తృతమైన చర్చలు జరిపి వినతిపత్రాలు

➤ మిగతా 2వ పేజీలో..

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి●●** ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థ 'హదీ× క్యాప్స్'ను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ, రుణ సేకరణపై ఈ సంస్థ రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. అలాగే ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారియోంతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్‌లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది.

రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కూడా ఢిల్లీ చేరుకుని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలని వారు కోరారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై, వానాకాలం సీజన్ దృష్ట్యా తెలంగాణకు యూరియా, ఇతర ఎరువుల సరఫరాను పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# పరవాడ ఫార్మాసిటీలో భారీ అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి●●** ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీలో మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు కార్మికులు లోపలే చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మరియు పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఫార్మాసిటీ ఫైర్ స్టేషన్ నుండి రెండు, పరవాడ కేంద్రం నుండి మరొక ఫైర్ ఇంజన్‌ను రంగంలోకి దించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ పారిశ్రామిక ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు అత్యంత మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని సీఎం స్పష్టం చేశారు.

పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఆయన.. విశాఖపట్నం పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని సంస్థల్లో తక్షణమే భద్రతా తనిఖీలు (సేఫ్టీ ఆడిట్) నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ప్రమాదంలో కార్మికులు మరణించడం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేత పీవీఎన్ మాధవ్, పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు స్పందిస్తూ.. ప్రమాదం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతాల్లో సేఫ్టీ నిబంధనల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. ప్రస్తుతం ఘటనపై అధికార యంత్రాంగం సమగ్ర దర్యాప్తు

# ఆయిల్‌పామ్ దిగుమతి సుంకం 44 శాతానికి పెంచాలని విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి●●** సమర్పించారు. మంత్రుల వెంట ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి (భువనగిరి), కొండా విశ్వేశ్వర్ రెడ్డి (చేవెళ్ల) కూడా పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ రైతులకు రక్షణ కల్పించాలి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన రాష్ట్ర మంత్రులు.. తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్' (ఎన్ఎంఈఓ-ఓపీ) లక్ష్యాలను తెలంగాణ అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో 70 వేల మందికి పైగా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

అయితే, ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 44 శాతం నుండి ఏకంగా 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల నుండి చౌక ధరలకు పామాయిల్ దిగుమతి కావడం వల్ల స్థానిక మార్కెట్లో ధరలు పడిపోయి, రైతులకు ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట కావడంతో ధరల అనిశ్చితి వల్ల రైతులు కుంగిపోతున్నారని, కాబట్టి దిగుమతి సుంకాన్ని తక్షణమే తిరిగి 44 శాతానికి పెంచి దేశీయ ఆయిల్‌పామ్ సాగును, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆయిల్‌పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేయాలని కోరారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి: శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ

అనంతరం కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రుల బృందం.. తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది. రాష్ట్రంలో వానాకాలం (ఖరీఫ్) వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున డి.ఎ.పి (డీఏపీ), యూరియా ఎరువుల అవసరం గణనీయంగా పెరిగిందని తెలిపారు. కేంద్రం కేటాయించిన కోటాకు, వాస్తవ సరఫరాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చి, రైతులకు ఎరువుల కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరారు. దీనితో పాటు, కేంద్ర ప్రభుత్వం పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోళ్లపై విధిస్తున్న 25 శాతం పరిమితిని పూర్తిగా ఎత్తివేయాలని మంత్రులు డిమాండ్ చేశారు. రైతులు పండించిన మొత్తం పంటను కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కింద కేంద్రమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ పరిమితిని తొలగిస్తే దేశంలో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు పెరిగి దిగుమతుల భారం తగ్గుతుందని వివరించారు. అలాగే తెలంగాణలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో పండిన 15 లక్షల టన్నుల మొక్కజొన్న, 3 లక్షల టన్నుల జొన్నల పంటలను ప్రస్తావిస్తూ.. మార్కెట్లో ధరలు ఎమ్ఎస్‌పీ కంటే దిగువకు పడిపోవడంతో రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భారీ ఆర్థిక భారం భరించి కొనుగోలు కేంద్రాలు తెరిచిందని తెలిపారు. ఈ పంటలను కూడా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు విధానంలో చేర్చి ఎమ్ఎస్‌పీపై సేకరించాలని విజ్ఞప్తి చేశారు.

జేపీ నడ్డా సానుకూల స్పందన:

మరోవైపు, కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు తెలంగాణలో ఎరువుల సరఫరా, పోషకాధారిత ఎరువుల సబ్సిడీ విధానంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల రాసిన లేఖలకు కేంద్రం నుండి సానుకూల స్పందన లభించింది. తెలంగాణలో యూరియా, డి.ఎ.పి తదితర ఎరువుల లభ్యతపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు

# ఘనంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

**మొదటిపేజీ తరువాయి●●** మందికి మంగళవారం నాటి రెండో విడత కార్యక్రమంలో ప్రదానం చేయడం ద్వారా ఈ ప్రక్రియ పూర్తయింది. దేశ ప్రతిష్టను పెంచిన ప్రముఖులు హాజరైన ఈ అట్టహాస వేడుకలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు కిం జరాపు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితర ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు.

# అమెరికా సెనేటర్ల ఘాటు వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి●●** ప్రోత్సహించడానికే ఈ రెండు దేశాలు మొగ్గు చూపుతున్నాయని విమర్శించారు. మరోవైపు మోంటానా సెనేటర్ టిమ్ షీహీ కూడా పాక్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ, అంతర్జాతీయ ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్‌కు ఒక దశాబ్దం పాటు ఆశ్రయం ఇచ్చిన చరిత్రను ప్రపంచం మరిచిపోలేదన్నారు. పాకిస్థానీలు తమ గూఢచార సంస్థ ఐఎస్ఐ ద్వారా అమెరికాపై పోరాడే శక్తులకు, ముఖ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లాకు నిధులు సమకూర్చారని ధ్వజమెత్తారు. అలాగే ఖతార్ సైతం దశాబ్దాలుగా మనీలాండరింగ్ ద్వారా ఉగ్రవాద సంస్థలకు భారీగా డబ్బును అందిస్తోందని ఆరోపించారు. శాంతి చర్చల్లో నిజమైన మిత్రులైన ఇజ్రాయెల్, సౌదీ, యూఏఈలను కాదని ఉగ్రవాద చరిత్ర ఉన్న దేశాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై వారు చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో సరికొత్త వివాదానికి ఆజ్యం పోశాయి.

# హర్మూజ్ జలసంధిపై పట్టు కోసం ఇరాన్ పట్టుదల

**మొదటిపేజీ తరువాయి●●** ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఖెర్ ఘాలిబఫ్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతం గతంలో యుద్ధానికి ముందున్న సాధారణ స్థితికి ఎప్పటికీ చేరుకోబోదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా పట్ల తమకున్న తీవ్ర అపనమ్మకాన్ని వ్యక్తం చేస్తూ.. తాము గతంలోనూ అమెరికన్లను నమ్మలేదని, ఇప్పుడూ నమ్మడం లేదని, భవిష్యత్తులోనూ వారి పట్ల ఇదే విధమైన కఠిన ధోరణితో ఉండటమే సరైనదని ఆయన తేల్చిచెప్పారు. ఇదిలావుండగా, స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల మధ్య ఇప్పటికే కీలక చర్చలు జరిగాయని, గతంలో నిలిపివేసిన (ఫ్రీజ్ చేసిన) 12 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి తుది ఒప్పందం కుదిరిందని ఘాలిబఫ్ పేర్కొన్నారు. అయితే, తమ దేశం నుంచి సోయాబీన్, మొక్కజొన్న, గోధుమలను కొనుగోలు చేసేందుకు ఇరాన్ అంగీకరిస్తేనే ఈ నిధులను విడుదల చేయడానికి అమెరికా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భిన్నంగా స్పందిస్తూ, హర్మూజ్ జలసంధి మార్గం ప్రస్తుతం పూర్తిగా తెరిచే ఉందని ప్రకటించారు. ఈ ప్రాంతంలోని తాజా పరిస్థితులపై జలసంధికి అవతలి వైపున ఉన్న ఒమన్ దేశం స్పందిస్తూ.. తాము అంతర్జాతీయ చట్టాలకు, టోల్ రహిత స్వేచ్ఛా నౌకాయానానికి కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాజా అవగాహన ఒప్పందంపై ఇరుపక్షాల నడుమ నిర్మాణాత్మక చర్చలు జరిగాయని ఒమన్ వెల్లడించింది.

## బాసర సరస్వతీ ఆలయంలో భారీ చోరీ: మహంకాళి అమ్మవారి వెండి కిరీటం, హుండీ అపహరణ.. సీసీ కెమెరాలపై బట్టలు కప్పి దొంగతనం

నిర్మల్

నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. ఆలయ మొదటి అంతస్తులో కొలువై ఉన్న మహంకాళి (కాళీమాత) అమ్మవారి గర్భగుడి తాళాలు పగలగొట్టిన దుండగులు.. అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటంతో పాటు ఆలయ హుండీని ఎత్తుకెళ్లారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే బాసర క్షేత్రంలో ఈ తరహా దోపిడీ జరగడం స్థానికంగా, భక్తుల్లో తీవ్ర కలకలం రేపింది.

మంగళవారం తెల్లవారుజామున సుప్రభాత సేవ, నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ గుడికి రాగా, గర్భగుడి తలుపుల తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. వెంటనే ఆయన ఆలయ భద్రతా సిబ్బందికి, ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించగా, అమ్మవారి వెండి కిరీటంతో పాటు హుండీ మాయమైనట్లు గుర్తించారు.

పోలీసుల ప్రాథమిక విచారణలో దొంగలు అత్యంత పక్కా ప్లాన్‌తో ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. ఆలయంలోని సీసీటీవీ కెమెరాలకు తాము దొరికిపోకుండా ఉండేందుకు, వాటిపై వస్త్రాలు (బట్టలు) కప్పి లోపలికి ప్రవేశించినట్లు విచారణలో వెల్లడైంది. గర్భగుడిలో నుంచి ఎత్తుకెళ్లిన హుండీలోని నగదును దోచుకున్న దుండగులు, ఖాళీ హుండీని ఆలయ సమీపంలోని వ్యాసగుడి వద్ద పారేసినట్లు పోలీసులు కనుగొన్నారు.

బాసర ఆలయంలో చోరీ జరిగిన ఉదంతంపై సమాచారం అందుకున్న

# ఖరీఫ్ సాగుకు రైతువేదికలో విత్తన మేళా ప్రారంభం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 23(జనసంఘర్షణ):** చర్ల మండలం, రైతు వేదికలో ఖరీఫ్ పంట సాగుకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు, విత్తన మేళా ప్రారంభమైంది. ఈ నెల జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు జరిగే ఈ మేళాలో వివిధ కంపెనీల పత్తి, వరి, విత్తనాలు, రైతులకు అందుబాటులో ఉంచారు. వీటితోపాటు నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను సైతం విక్రయించేందుకు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపు డీలర్లకు అవకాశం కల్పించారు. ఇర్ప శ్రీనివాసరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ..లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అధికంగా పత్తి, వరి సాగు విస్తీర్ణం ఉంటుంది. రైతులు నాణ్యత లేని విత్తనాలతో ఏటా నష్టపోతున్న నేపథ్యంలో, ప్రభుత్వమే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా విత్తన మేళా నిర్వహిస్తోందని తెలిపారు. ఇందల బుచ్చిబాబు ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్దతు ధరతోపాటు బోనస్ ప్రకటించిన సన్నరకం ఏడు రకాల విత్తనాలు మాత్రమే సాగు చేసుకోవాలని సూచించారు. ఇందులో బీపీటీ 5204, తెలంగాణ సోనా,ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, జైశ్రీరాం, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్ 962, డబ్ల్యూజీఎల్ 44, జేజీఎల్ 1798 వరి వంగడాలు రైతువేదికల్లో అందుబాటులో ఉంటాయని, చర్ల మండల వ్యవసాయ అధికారిని లావణ్య తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు, ఆర్. కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమకుర్తి భద్రం, ఇందల రమేష్, పటేల్ వెంకటేశ్వర్లు, రుంజారాజా వ్యవసాయ విస్తరణ అధికారి అర్పీథి, ఎడారి గణపతి, సత్యం ఫెర్టిలైజర్ షాప్ ఓనర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ - కేవైసి పేరుతో గ్యాస్ ఏజెన్సీ దోపిడీని అరికట్టండి..!

- డెలివరీ పేరుతో వినియోగదారులను దోచేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి
- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు, జూన్ 23(జనసంఘర్షణ):** మణుగూరు, పినపాక నియోజకవర్గంలోని హెచ్ పీ, భారత్ గ్యాస్, అలాగే జిసిసి ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలలో నిర్వాహకులు డోర్ డెలివరీ పేరుతో వినియోగదారుల నుండి ముక్క పిండి అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారని,అలాగే అశ్వాపురం మండలంలోని అభిరామ్ గ్యాస్ ఏజెన్సీలో ఈ -కే వై సి పేరుతో వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరో పణలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది, కర్నె రవి డిమాండ్ చేశారు. ఆయన కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశిత ధరలకు గ్యాస్ కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు డెలివరీ పేరుతో ఒక్కో గ్యాస్



పై రూ. 50 నుండి 100 రూపాయలు అదనపు డబ్బులను వసూలు చేయడం, అభిరామ్ హెచ్ పీ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఈ -కే వై సి ప్రక్రియ నిర్వహించేందుకు వినియోగదారుల నుంచి 200 రూపాయలు అదనపు చార్జీలు వసూలు చేయడం సరైన విధా నం కాదని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ -కే వై సి పూర్తయిన తర్వాత అవసరం లేకపోయినా గ్యాస్ పైపులను వినియోగ దారులకు అందిస్తూ అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాల్సిన సమయం లో కొందరు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడటంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు అదనపు భారంతో ఆర్థికంగా నష్టపోతారని కర్నెరవి అన్నా రు. ఈ అంశంపై పౌరసరఫ రాల శాఖ, ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలికి తీసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గ్యాస్ సిలిండర్‌పై అదనపు వసూళ్లు, ఈ -కే వైసి పేరుతో జరిగే అక్రమ వసూళ్లను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేగాక కొందరు గ్యాస్ నిర్వాహకులు బ్లాకు మార్కెట్ లో ఒక్కో సిలిండర్ 15 వందల నుండి 2000 రూపాయలకు విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్లు చేయడం సహించరానిది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై డిటి తక్షణమే స్పందించి గ్యాస్ ఏజెన్సీ లలో తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో గ్యాస్ ధరలను ఉంచాలన్నారు. లేనిచో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ఇడమయ్యకు చేయూత..దాతల సహకారంతో రూ.22 వేల ఆర్థిక సాయం

- చీమలమర్రి మురళీకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 23(జనసంఘర్షణ):** చర్ల మండలంలోని అత్యంత మారుమూల గ్రామమైన బక్కచింతలపాడుకు చెందిన ఇడమయ్య రెండు కాళ్లు కోల్పోయి, చేతులు కూడా సరిగా పనిచేయని నిస్సహాయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఆయన దుస్థితిపై స్పందించిన పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు. హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కామిని శివరామకృష్ణ రూ. 10,000, హైకోర్టు న్యాయవాది సి. హెచ్. సతీష్ కుమార్ రూ. 5,000, టీవీ9 రిపోర్టర్ అనిల్ రెడ్డి రూ. 5,000, ఎడారి భూపతి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 22,000 నగదును కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ చేతుల మీదుగా ఇడమయ్య, సుశీల దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతల సేవాభావాన్ని చీమలమర్రి మురళీకృష్ణ కొనియాడారు. అలాగే భద్రాచలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త బిర్రు సుధాకర్, ఇడమయ్య కు కృత్రిమ కాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇడమయ్యకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ.. ఆయన సమస్యను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇడమయ్యకు మరింత సహాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తుండడం సంతోషకరమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.



# కేంద్రంపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు నిప్పులు!

**కామారెడ్డి/జూన్ 23/(జన సంఘర్షణ)** కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.




**ముఖ్యమైన ముఖ్యాంశాలు:**

సవతి తల్లి ప్రేమ: తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తోంది. జొన్న కొనుగోలు చేయకుండా కేంద్రం పూర్తిగా చేతులెత్తేసింది.

రైతులకు అండగా కాంగ్రెస్: కేంద్రం నిర్లక్ష్యం చేసినా, కాంగ్రెస్ ఎమ్మెల్యేల చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జొన్న కొనుగోళ్లను విజయవంతంగా చేపట్టాం.

పంటల దిగుబడి పెరుగుదల: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో పంటల సాగు 40% పెరిగింది. ఎఫ్‌సీఐ జాప్యం చేస్తున్నప్పటికీ, తెలంగాణ వడ్లను పకడ్బందీగా కొనుగోలు చేస్తున్నాం.

కృత్రిమ యూరియా కొరత: కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కక్షపూరితంగా కేంద్రం కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తోంది. రామగుండం ఫ్యాక్టరీ నుండి తెలంగాణకు యూరియాను కేటాయించడం లేదు.

రైతుల కోసం పోరాటం: కేంద్ర బీజేపీ మొండి వైఖరి వల్లే వ్యవసాయం కుంటుపడుతోంది.

నాడు మూడు నల్ల చట్టాలతో కుట్రలు చేసిన బీజేపీ, నేడు తెలంగాణ పంటలను కొనకుండా వేధిస్తోంది. మోదీ ప్రభుత్వంతో కొట్లాడైనా సరే ప్రతి రైతుకు యూరియా అందేలా చూస్తాం. ఈ కార్యక్రమంలో, జుక్కల్ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే, మదన్మోహన్, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్, గడ్డం చంద్రశేఖర్, కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- యువత మత్తు పదార్థాలను విడనాడాలి
- చర్ల సీఐ ఏ రాజువర్మ
- సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్ జాన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 23(జనసంఘర్షణ):** యువత మత్తు పదార్థాలను విడనాడి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు కృషి చేయాలని చర్ల సీఐ ఏ రాజు వర్మ , చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్ జాన్ పిలుపునిచ్చారు. ఈగల్ ఫోర్స్ తెలంగాణ శాఖ పిలుపుమేరకు చర్ల పోలీస్ శాఖ సీఐ ఏ.రాజువర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల సీఐ ఏ.రాజు వర్మ, ప్రభుత్వ వైద్యాధికారి ఆర్ జాన్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పీ.కేశవ్, చర్ల గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్రు బాలాజీ, పలువురు ఆటో యూనియన్ నాయకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# అఖండ భారత ఆత్మబంధువు




భారతమాత నుదుటిపై కాశ్మీర తిలకం చెరిగిపోతుంటే
కనుల నిండా నిప్పులు కురిపించిన ధీరుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ
దేశ విభజన గాయాల వేదనను గుండెల్లో దాచుకొని
అఖండ భారతావని కోసం నడుం బిగించిన మహోన్నతుడు!
ఒకే దేశంలో రెండు చట్టాలా?
ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులా?
ఒకే దేశంలో రెండు జండాలా? అంటూ పార్లమెంటు సభను సైతం గర్జనతో ఊపిన వీరుడు!
సింహంలా కదిలాడు కాశ్మీర సరిహద్దుల వైపు
పరిమిట్ల సంఖ్యలను తెంచేసి పోరాట రూపమై,
భారతదేశ ఐక్యత కోసం సార్వభౌమత్వం రక్షణ కోసం
తన ప్రాణాన్నే పణంగా పెట్టిన అమరజీవి
లాల్చౌక్ సాక్షిగా సాగిన నీ బలిదానం
కోట్లాది గుండెల్లో దేశభక్తి రగిలించిన ఇంధనం
నువ్వు చిందించిన రక్తం వృధా కాలేదు శ్యాంప్రసాద్ జి
నీ ఆశయాల సాకారమే నేటి అఖండ భారతావని!
370 అధికరణం కుప్పకూలిన వేళ
నీ ఆత్మ శాంతించి ఉంటుంది దేశభక్తుడా!
భారతమాత కిరీటంపై కాశ్మీరం శాశ్వతంగా నిలిచిన వేళ
నీ త్యాగం చరిత్ర పుటల్లో అమరమై వెలిగింది!
సమగ్ర దేశం కోసం నువ్వు కన్న కలలు నేటి తరానికి నిరంతర స్ఫూర్తి దీపాలు ఓ అఖండ భారత శిల్పి! ఓ వీర భారత పుత్రుడా!
నీ వర్ధంతి వేళ... ఇదే నా అక్షర సుమార్చిన కుసుమాంజలులు
శతకోటి ప్రణామాలు.


బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల

**– బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల**

# రెండు బైకులు ఢీ..

- ఇద్దరికి తీవ్ర గాయాలు

**బోధన్/జూన్ 23/(జన సంఘర్షణ)** బోధన్ పట్టణంలోని మర్రిమైసమ్మ మందిరం వద్ద మంగళవారం ఉదయం రెండు బైకులు ఢీకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. బోధన్ మర్రిమైసమ్మ గుడి వద్ద ఆగి ఉన్న సావిత్రి దంపతుల బైక్ను కొండల్వాడికి వెళ్తున్న షారుఖ్ బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. బోధన్ 108 సిబ్బంది ఈఎంటీ లక్ష్మణ్, పైలట్ కేశవ్ ప్రథమ చికిత్స చేసి బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



# జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండలంలోని శాంత బయోటెక్ పరిశ్రమలో జిల్లా పారిశ్రామిల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలు పారిశ్రామిక అభివృద్ధి జరిగి పరిశ్రమల స్థాపన, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం చొరవ చూపాలన్నారు. పరిశ్రమలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కోసం నూతన యాప్ శిక్షణను పారిశ్రామిక వేతలకు జరిగింది. పారిశ్రామికవేత్తలు చాలా ఉత్సాహంతో వారి సందేహాలు నివృత్తి చేసుకోవడం జరిగింది. కార్యక్రమం అంతరం శాంత బయోటెక్ పరిశ్రమలలో మొక్కలు నాటి, వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ప్రకాష్ రావు,ఐల అధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి, అసోసియేషన్ సభ్యులు, వివిధ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.





జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
బుధవారం
24 జూన్ 2026

# తెలంగాణ రైతాంగాన్ని తప్పుదోవ పట్టించడం మానండి

- తుమ్మల నాగేశ్వరరావు సమాధానం చెప్పాలి.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు డిమాండ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23: (జన సంఘర్షణ)

2004 నుండి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆ పదేళ్ల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్ని నిధులు వచ్చాయి? అందులో తెలంగాణ ప్రాంతానికి ఎంత వాటా వచ్చింది? ఎన్ని జాతీయ రహదారులు, ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు, ఎన్ని కేంద్ర విద్యాసంస్థలు, ఎన్ని అభివృద్ధి పథకాలు తెలంగాణకు లభించాయో కాంగ్రెస్ నాయకులు ముందుగా ప్రజలకు వివరించాలి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు రైతుల సమస్యలపై వాస్తవాలు తెలుసుకోకుండా కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యం. తెలంగాణ రాష్ట్రానికి ఎంత యూరియా, ఎంత డీఏపీ అవసరమో రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతుంది. రాష్ట్రం పంపిన ఇండెంట్ల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం ఎరువులను దశలవారీగా సరఫరా చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్టాక్ మానిటరింగ్ వ్యవస్థలో యూరియా, డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నట్లు నమోదు అవుతున్నప్పుడు, మార్కెట్‌లో రైతులకు ఎరువులు దొరకకపోవడానికి కారణం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. స్టాక్ బోర్డుల్లో నిల్వలు కనిపిస్తుంటే రైతులు ఎందుకు ఎరువుల కోసం క్యూల్లో నిలబడుతున్నారు? ఈ వ్యత్యాసానికి బాధ్యులు ఎవరు?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సంబంధించిన ప్రతి అంశంలో గందరగోళం నెలకొంది. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదు. జొన్నల కొనుగోళ్లు సంతృప్తికరంగా లేవు. పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా, డీఏపీ సరఫరాలో నిరంతరం సమస్యలు తలెత్తుతున్నాయి. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తికే ఎరువుల సరఫరా వ్యవస్థపై సరైన అవగాహన లేకపోతే రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం మానుకోవాలి.తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు కారణాలను గుర్తించి,ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి. స్టాక్ బోర్డుల్లో ఉన్న నిల్వలు రైతులకు ఎందుకు అందడం లేదో నిగ్గు తేల్చాలి. జిల్లాల వారీగా ఎంత యూరియా, ఎంత డీఏపీ వచ్చిందో, ఎంత పంపిణీ చేశారో ప్రజలకు వెల్లడించాలి. తెలంగాణ రైతాంగం తరపున భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది ఏమిటంటే: రాష్ట్రానికి



అవసరమైన ఎరువుల వివరాలను వెంటనే వెల్లడించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత యూరియా, డీఏపీ అందిందో శ్వేతపత్రం విడుదల చేయాలి. బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రైతుల సమస్యలపై రాజకీయాలు మానుకుని పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తేలికగా తీసుకోవద్దని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాస్తవాలను ప్రజలకు వెల్లడించి తక్షణ చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.

# నాణ్యమైన విత్తనం, అధిక దిగుబడికి పునాది

- రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారజిల్లాలోని మనోహరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, విత్తన మేళాలో గల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 4.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 1 లక్ష మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం కొనుగోలు జరిగిందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.





వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనం అత్యంత కీలకమని, మంచి పంటకు విత్తనమే పునాది అని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధృవీకరించిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించాలని సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు, ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విత్తన మేళాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల పంట వంగడాలు, వాటి ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం, తెగుళ్ల నిరోధకత వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు,అస్థిర వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే,వర్షాభావాన్ని తట్టుకునే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని పొందగలరని తెలిపారు.వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మందుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యత అని, నాణ్యమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి రైతు శాస్త్రీయ సాగు విధానాలను అనుసరిస్తూ, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపడితే దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయ వ్యయాలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన విత్తనం, సరైన సాగు పద్ధతులు, సమయానుకూల వ్యవసాయ సలహాలతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యానవన పంటల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, వాటి ప్రయోజనాలపై గ్రామస్థాయి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్, ఏఎంసి చైర్ పర్సన్ కీర్తన, విటల్ రెడ్డి,ఏడిఏ టెక్నికల్ వినయ్, ఏడిఏ నర్సాపూర్ సంధ్య, మండల వ్యవసాయ అధికారి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- కుంజా ధర్మ, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జూన్ 23(జనసంఘర్షణ):

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ.. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయవాద భావజాలానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. దేశ విభజన సమయంలో మొత్తం బెంగాల్‌ను పాకిస్తాన్‌లో కలపాలన్న ప్రయత్నాలను అడ్డుకొని, పశ్చిమ బెంగాల్ భారతదేశంలో కొనసాగేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రిగా సేవలందించిన ఆయన, దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారని తెలిపారు.




జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేగా" అనే నినాదంతో ఉద్యమించిన డాక్టర్ ముఖర్జీ, దేశ సమగ్రత కోసం తన జీవితాన్నే అర్పించారని కుంజా ధర్మా అన్నారు. 1953 జూన్ 23న కాశ్మీర్‌లో నిర్బంధంలో ఉండగానే ఆయన అమరుడయ్యారని, నేడు దేశవ్యాప్తంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. భారతదేశ ఏకత్వం, అఖండత కోసం ఆయన చూపిన మార్గం నేటికీ దేశభక్తులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల చంద్రశేఖర్, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, షేర్ శ్రీను, జంపాల ప్రభాకర్, జి. వెంకటేశ్వర్లు (జీవా), కనసాని శ్రీనివాస్, జి. కేశవరావు, రంగులగుర్తి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం

- రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23: (జన సంఘర్షణ)





మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, 4వ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, 3వ వార్డు గూగులోత్ రవి, 9వ కౌన్సిలర్ దేవుని రంజిత్ ,11వ డా కి శ్యామల స్వామి, కోఆప్షన్ గౌస్‌కలిసి వార్డును సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మన 4వ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్ మాట్లాడుతూ..వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి, ప్రాధాన్యత ఆధారంగా ఒక్కొక్కటిగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలను అందించడం మా బాధ్యత. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు. మాటలు కాదు. చేతలతో అభివృద్ధి. హామీలు కాదు..పరిష్కారాలే మా లక్ష్యం అన్నారు".

# తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలంగాణ

- ఉద్యమకారుల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షుడు గుండా ఎల్లం రామాయంపేట మాజీ ఎంపీపీ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)



నాపైన నమ్మకం విశ్వాసము ఉంచి నన్ను ఉద్యమకారుల మెదక్ జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఓరగంటి ఆనంద్ కి రాష్ట్ర పెద్దలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమం కెరటాలు ఉవ్వెత్తున ఎగసిన వేల ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేసిన ఉద్యమకారులందరినీ ఏకం చేసి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరునట్లు కృషి చేస్తాను, జిల్లాలో అన్ని మండలాల పర్యటించి మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ వివిధ రూపాలలో ఉద్యమించిన వారి జాబితాను సిద్ధం చేసి రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వానికి పంపించి ఉద్యమకారులకు మేలు లబ్ధి చేకూరునట్లు, వారి హక్కుల కొరకు కృషి చేస్తాను.

# స్పందించిన మున్సిపల్ కమిషనర్

బోధన్/జూన్23/(జన సంఘర్షణ)



బోధన్ పట్టణంలోని షర్బతి కెనాల్ దుస్థితిపై .. ప్రచురితమైన 'బోధన్ షర్బతి కెనాల్ దుస్థితి ఇది' కథనానికి మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ స్పందించారు. కెనాల్లో పేరుకుపోయిన చెత్త కారణంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. దగ్గరుండి జేసీబీ ద్వారా కెనాల్లోని చెత్తను తొలగింపజేశారు. శుభ్రత పనులను పర్యవేక్షించారు. చర్యలు తీసుకున్న కమిషనరు స్థానికులు అభినందించారు.

# సర్ (ఎస్ ఐ ఆర్)ను రద్దు చేయాలి

- కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మెదక్ సీపీఎం కార్యదర్శి కాలిక్ డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)



కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఎస్ ఐ ఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాలిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల జిల్లా కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ పేరుతో చేపడుతున్న చర్యలు ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని కోరారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని కాలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా బాబు నాయక్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మండల ఉపసర్పంచుల ఫోరం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కాట్రియాల ఉపసర్పంచ్ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పిట్ల నరేశ్, ఉపాధ్యక్షులుగా విజయభాస్కర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## జ్ఞాన వికాసానికి గ్రంథాలయం ఓ వేదిక...

- కామారెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌కు ఘన సత్కారం"



కామారెడ్డి /జూన్ 23/(జన సంఘర్షణ

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈరోజు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను ఆయన పరిశీలించారు. చదువుకునే వారికి ప్రశాంతమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించినందుకు గ్రంథాలయ చైర్మన్ లిమద్ది చంద్రకాంత్ రెడ్డిని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని, ఇటువంటి సౌకర్యాల కల్పన సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు ప్రజా సేవ, విద్యాభివృద్ధి యువత ప్రగతి కోసం కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రెడ్యా నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు, చైర్మన్ ఇర్షత్, డీసీసీ కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కామారెడ్డి జిల్లా గ్రంథాలయం సేవా కార్యక్రమాలకు అంకితమైన చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని అభినందించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి..

- బియల్‌ఏ ల పాత్ర అత్యంత కీలకం: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్







ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) ప్రక్రియపై ప్రతి కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ (బి యల్ ఏ ) పూర్తి అవగాహనతో పనిచేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సంగుపేట్‌లోని శ్రీ లక్ష్మీదేవి గార్డెన్‌లో ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ బి యల్ ఏ ల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ హాజరయ్యారు. మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే పరిగి రామ్మోహన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు, కార్పొరేషన్ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డాక్టర్ సెల్ చైర్మన్ రాజీవ్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, బి యల్ ఏ లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2002లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ఓట్లను చేర్చేందుకు జరిగినప్పటికీ, ప్రస్తుతం సెక్యులర్ ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా వ్యవహరించాలని పేర్కొన్న ఆయన, ఒకప్పుడు టి.ఎన్. శేషన్ నాయకత్వంలో ఎన్నికల సంఘం అంటే ప్రతి ఒక్కరికీ గౌరవంతో పాటు భయం కూడా ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, బిఎల్‌ఏ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒక్క ఓటు కూడా ప్రభుత్వాలను గద్దె ఎక్కించే శక్తి, గద్దె దించే శక్తి కలిగి ఉంటుందని, అందుకే బూత్ స్థాయిలో బిఎల్‌ఏ ల పాత్ర అత్యంత కీలకమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 70 శాతం అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అరాచకాలను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని, ఆ పార్టీ రాజకీయంగా ముగింపు దశకు చేరుకుందని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని నమోదు చేస్తోందని, మహిళల అభివృద్ధి, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం

- ముఖ్యఅతిథి బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి...



రుద్రూర్/జూన్ 23/(జన సంఘర్షణ)

24:06:2026 బుధవారం ఉదయం 10:00 గంటలకి రుద్రూర్ శశిరేఖ గార్డెన్ నందు భారత ఎన్నికల సంఘం.. అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25, 2026 నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తుంది. కావున మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కలదు. కావున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కూడా హాజరు కాగలరని మనవి. మీబోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ (సర్పంచ్మ్యానీపూర్ )బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ పేర్కొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువతే కీలక శక్తి

- వ్యసనాలకు కాదు..లక్ష్య సాధనకు అడుగులు వేయాలి.
- డ్రగ్స్‌కు దూరంగా..క్రీడలకు చేరువగా ఉండాలి.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.






ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధిజూన్ 23 (జన సంఘర్షణ)

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మెదక్ టౌన్ సీఐ మహేష్ ఆధ్వర్యంలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించే లక్ష్యంతో మంగళవారం వన్-డే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో యువ జనాభా అత్యధికంగా ఉందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత తమ శక్తి, సామర్థ్యాలను సానుకూల దిశలో వినియోగిస్తే దేశాభివృద్ధికి బలమైన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు యువత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణిక ఆనందం కోసం డ్రగ్స్ వైపు అడుగులు వేయడం జీవితాన్ని చీకటిలోకి నెట్టేస్తుందని, ఒకసారి వాటికి బానిసైతే ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు, కుటుంబ బంధాలు, వ్యక్తిత్వం అన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు. డ్రగ్స్‌కు 'నో' చెప్పండి క్రీడలకు 'ఎస్' చెప్పండి" అనే సందేశాన్ని ప్రతి యువకుడు జీవితంలో ఆచరించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, జీవితంలో విజయాలను అందుకోవడానికి క్రీడలు కూడా ఒక మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు యువతకు మంచి మార్గదర్శకులుగా ఉండాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు, క్రీడా పోటీలు, విద్యాసంస్థల్లో చైతన్య సదస్సులు నిరంతరం నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించి డ్రగ్స్ రహిత మెదక్ జిల్లాను నిర్మించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ యువతతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీతపస్వి రామ్‌రావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డికి ఆహ్వానం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండాలో జూలై 1న నిర్వహించనున్న శ్రీ తపస్వి రామ్‌రావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి మహోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగ్యా నాయక్, నాయకులు రామచంద్రారెడ్డి, రంజా, సూర్య నాయక్, రమేష్, శ్రీను నాయక్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కంఠ తిరుపతిరెడ్డికి ఆహ్వానం


ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని కామారం తండాలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మెదక్ జిల్లా నాయకులు కంఠ తిరుపతిరెడ్డిని గ్రామస్తులు ఆహ్వానించారు. మంగళ వారం కామారం మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో కామారం తండా గ్రామస్తులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్ నాయక్, సత్యనారాయణ గౌడ్, రాములు నాయక్, కిషన్ నాయక్, మున్యా నాయక్, పరశురాం నాయక్, మోహన్ నాయక్, రవీందర్ నాయక్ , సురేందర్ నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్పై ఏసీబీ కేసు

- ఆదాయానికి మించి రూ.3 కోట్ల ఆస్తులు గుర్తింపు
- కొమ్ముూరి మల్లారెడ్డి ఇల్లు సహా 10 చోట్ల ఏసీబీ సోదాలు..
- 4 ఇళ్లు, కమర్షియల్ బ్లాక్, 8 ప్లాట్లు, 10.23 ఎకరాల భూమి స్వాధీనం
- నగదు రూ.3.31 లక్షలు, బ్యాంక్ బ్యాలెన్స్ రూ.50 లక్షలు, 3 లాకర్లు గుర్తింపు



నిజామాబాద్, /జూన్ 23:/( జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి (ఎక్సైజ్ సూపరింటెండెంట్) కొమ్మూరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. అవినీతి పద్ధతులు, అనుమానాస్పద మార్గాల ద్వారా ఆస్తులు సంపాదించినట్లు అధికారులు గుర్తించారు.

**11 చోట్ల ఏకకాలంలో సోదాలు...**

అవినీతి నిరోధక చట్టం22 2 5 1988, 35 13(1)(ఎ) తీ/ష 13(2) క్రింద కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు జూన్ 23న మల్లారెడ్డి నివాసంతో పాటు ఆయన బంధువులు, బినామీలు, సహచరులకు చెందిన 10 ఇతర ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు..**

సోదాల్లో 4 నివాస గృహాలు, 1. కమర్షియల్ బ్లాక్, 8 ఓపెన్ ప్లాట్లు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమి బయటపడ్డాయి. అలాగే సుమారు రూ.3.31 లక్షల నగదు, రూ.50 లక్షల బ్యాంక్ బ్యాలెను గుర్తించారు. నిందితుడి భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న 3 బ్యాంక్ లాకర్లను గుర్తించి, దర్యాప్తులో భాగంగా తెరవనున్నారు. వీటితో పాటు ఒక గ్రాండ్ విటారా కారు, ఒక టీవీఎస్ స్కూటీని

**రూ.3 కోట్ల విలువైన ఆస్తులు..**

సోదాల్లో గుర్తించిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని ఏసీబీ పేర్కొంది. స్థిరాస్తుల మార్కెట్ విలువ డాక్యుమెంట్ విలువ కంటే అనేక రెట్లు



ఎక్కువగా ఉంటుందని అంచనా. మరిన్ని ఆస్తులపై ధృవీకరణ కొనసాగుతోందని, కేసు దర్యాప్తులో ఉందని తెలిపింది.

**నిందితుడిని కోర్టులో హాజరుపర్చనున్న ఏసీబీ..**

నిందిత అధికారి కొమ్మూరి మల్లారెడ్డిని హైదరాబాద్ నాంపల్లిలోని గౌరవ అడిషనల్ స్పెషల్ జడ్జి ఫర్ ట్రయల్ ఆఫ్ ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల కోర్టులో జ్యుడీషియల్ రిమాండ్ కోసం హాజరుపరచనున్నారు.

**అవినీతిపై ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నంబర్ 1064..**

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ కోరింది. వాట్సాప్ నెంబర్ 9440446106 ఫేస్బుక్ (Telangana ACB), ఎక్స్ (@Telangana ACB) ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొంది.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు

**బోధన్/జూన్ 23/(జన సంఘర్షణ)**

విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలాప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో నాలుగెకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు,



ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థులు సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో పామాయిల్ విప్లవం...

- నడిగడ్డలో కలలు పండించిన కేసీఆర్!
- ముందుచూపు ఉన్న నాయకత్వం... నేడు రైతు ఇంట్లో సిరిసంపదలు!
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చెరిపేస్తామని విర్రవీగే వారు - చేరపగలరా ...? ఈ ఆనవాళ్లు

**గద్వాల/జూన్ 23/(జన సంఘర్షణ)**

జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ (నడిగడ్డ ముచ్చట్లు) ఒకప్పుడు పామాయిల్ సాగు అంటే కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమని భావించేవారు. అక్కడి వాతావరణ పరిస్థితులకే ఈ పంట అనుకూలమని చెప్పేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల భవిష్యత్తుపై దూరదృష్టితో ఆలోచించిన గౌరవ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణలోనూ పామాయిల్ సాగును ప్రోత్సహించారు. ప్రత్యేకంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ముఖ్యంగా నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన పామాయిల్ సాగు నేడు అద్భుత ఫలితాలను ఇస్తోంది. ఒకప్పుడు ఎండలతో, వలసలతో గుర్తింపు పొందిన ఈ నేల నేడు



పచ్చని పామాయిల్ తోటలతో కళకళలాడుతోంది. రైతులు ప్రభుత్వంపై, కేసీఆర్ ఆలోచనలపై నమ్మకం ఉంచి సాగు ప్రారంభించగా, నేడు వేల ఎకరాల్లో పంటలు పండుతూ మంచి ఆదాయాన్ని అందిస్తున్నాయి. ఒక్కో సీజన్‌లో వేల టన్నుల దిగుబడులు వస్తుండగా, వందలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోంది. ఇటీవల దాదాపు వెయ్యి ఎకరాల నుంచి వచ్చిన పంటను 20కి పైగా లారీల ద్వారా తరలించడం ఈ విజయానికి నిదర్శనం. ఐజ పట్టణంలోని తుప్పత్రాల రోడ్డులో గల వెయ్‌బ్రిడ్జి వద్ద నిత్యం రైతుల పామాయిల్



పంటతో కళకళలాడుతున్న దృశ్యాలు తెలంగాణ రైతాంగ విజయగాథను చెబుతున్నాయి. ఇది కేవలం ఒక పంట విజయమే కాదు... రైతు సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల ఫలితం. నేటి ఈ సిరిసంపదలకు, రైతుల ముఖాల్లోని ఆనందానికి, తెలంగాణ వ్యవసాయ రంగంలో వచ్చిన ఈ మార్పుకు కేసీఆర్ ముందుచూపే బలమైన పునాది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది...ఆ ఆలోచనకు నేటి పామాయిల్ తోటలే సాక్ష్యం!తుప్పత్రాల ఈ కార్యక్రమంలో వీరేష్. బిఆర్ఎస్ నాయకుడు పేర్కొన్నారు

# దేశ సమైక్యతకు, జాతీయవాదానికి ప్రతీక ముఖర్జీ

- బీజేపీ రాష్ట్ర నేత కుంజా ధర్మా
- భద్రాచలంలో ఘనంగా డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు
- పశ్చిమ బెంగాల్ భారత్‌లో ఉండటానికి ముఖర్జీయే కారణం: భద్రాచలం బీజేపీ నివాళులు
- "ఒకే దేశంలో రెండు జెండాలు చెల్లవు" అని పోరాడిన మహోన్నతుడు శ్యామప్రసాద్ ముఖర్జీ
- బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ముఖర్జీ వర్ధంతి.. తరలివచ్చిన ముఖ్య నాయకులు

**భద్రాచలం జూన్ 23 (జన సంఘర్షణ)**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, అఖండ భారత దేశభక్తుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) వేడుకలను పురస్కరించుకొని భద్రాచలంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీలో గల భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ సేవలో ఆయన చేసిన త్యాగాలను, చూపిన పోరాట పటిమను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ.. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యతకు, జాతీయవాద భావజాలానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. దేశ విభజన సమయంలో మొత్తం బెంగాల్ ప్రాంతాన్ని పాకిస్తాన్ లో కలపాలనే కుట్రలు జరిగాయని కుంజా ధర్మా గుర్తుచేశారు. ఆ ప్రయత్నాలను ముఖర్జీ అత్యంత ధైర్యంగా అడ్డుకొని, పశ్చిమ బెంగాల్ భారతదేశంలోనే కొనసాగేలా చేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కేంద్ర మంత్రిగా సేవలందించిన శ్యామప్రసాద్ ముఖర్జీ, దేశ ప్రయోజనాల విషయంలో ఎన్నడూ రాజీపడలేదని తెలిపారు. ఆదర్శాలకు కట్టుబడి తన మంత్రి పదవికే రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడిన గొప్ప వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రతిపత్తి ఉండటాన్ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేగా" (ఒకే దేశంలో రెండు చట్టాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు చెల్లవు) అనే సింహనాదంతో ఆయన కాశ్మీర్ ప్రత్యేక హోదాపై ఉద్యమించారని వివరించారు. దేశ సమగ్రత కోసం నిరంతరం పోరాడిన డాక్టర్ ముఖర్జీ, 1953 జూన్ 23న




కాశ్మీర్‌లో నిర్బంధంలో ఉండగానే దేశం కోసం అమరుడయ్యారని తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామని, భారతదేశ ఏకత్వం కోసం ఆయన చూపిన మార్గం నేటికీ దేశభక్తులకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ ఘన నివాళుల కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, పార్టీ ప్రముఖ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల చంద్రశేఖర్, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, షేర్ శ్రీను, జంపాల ప్రభాకర్, జి. వెంకటేశ్వర్లు (జీవా), కనసాని శ్రీనివాస్, జి. కేశవరావు, రంగులగుర్తి రామాచారి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**కామారెడ్డి బ్యూరో./జూన్ 23/(జన సంఘర్షణ)**

జుక్కల్ సెగ్మెంట్ పెద్ద కొడప్గల్ హైవే బ్రిడ్జిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్లం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. మద్నూర్ నుంచి తన సహోద్యోగి హోంగార్డ్ మధుతో కలిసి ద్విచక్ర వాహనంపై విధులకు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మధు పరిస్థితి నిలకడగా ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్‌లో ఘనంగా డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

- శ్యామాప్రసాద్ ముఖర్జీ జీవితం విద్యార్థులకు ఆదర్శం: బీజేపీ జిల్లా కార్యదర్శి బోడా పూనియా నాయక్
- దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహోన్నత నాయకుడు ముఖర్జీ: గ్రావిటీ స్కూల్ వేడుకల్లో నివాళులు
- విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలను పెంపొందిస్తున్న గ్రావిటీ ప్రీమియర్ స్కూల్
- "ఒకటే దేశం.. ఒకటే జెండా": శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌లో స్ఫూర్తిదాయక ప్రసంగాలు



**ఇల్లందు జూన్ 23 (జన సంఘర్షణ)**

భారతదేశ మహనీయుడు, గొప్ప దేశభక్తుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకొని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పలువురు ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీజేపీ జిల్లా కార్యదర్శి బోడా పూనియా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ సమైక్యత, జాతీయత, దేశభక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. "ఒక దేశంలో రెండు విధానాలు, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండకూడదు" అనే నినాదంతో జమ్మూ కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటాన్ని ఆయన గుర్తుచేశారు. దేశ సమగ్రత కోసం, అఖండ భారతావని కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహోన్నత నాయకుడు ఆయన అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం వంటి ఉత్తమ విలువలను చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశ భవిష్యత్తు అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే నైతిక విలువలతో కూడిన ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ.. తమ పాఠశాల ఎల్లప్పుడూ నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కనకయ్యను విమర్శించే స్థాయి మీకు లేదు

- బానోత్ రాంబాబు హెచ్చరిక
- ఆ మీటింగ్ వెనుక బీజేపీ-బీఆర్ఎస్ రహస్య బంధం బహిర్గతమైంది: కాంగ్రెస్ ధ్వజం
- అభివృద్ధిపై 'ప్రజా వేదిక'గా తేల్చుకుందాం.. రాంబాబు బహిరంగ సవాల్
- మాట జారితే తీవ్ర పరిణామాలు ఉంటాయి.. హరిప్రియకు ఇల్లందు మార్కెట్ చైర్మన్ వార్నింగ్



**ఇల్లందు జూన్ 23 (జన సంఘర్షణ)**

ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ యుద్ధం ముదిరింది. గత ఎన్నికల్లో ఇల్లందు ప్రజలు ఇచ్చిన తీర్పు మత్తు వదలకనే మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ విచక్షణారహితంగా మాట్లాడుతున్నారని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన సమావేశాన్ని, నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కాకుండా కేవలం శాసనసభ్యులు కోరం కనకయ్యను వ్యక్తిగతంగా విమర్శించడానికే ఉపయోగించారని రాంబాబు మండిపడ్డారు. సందర్భాన్ని వదిలేసి ఎమ్మెల్యేపై బురదజల్లేందుకే ఆ బీఆర్ఎస్ మీటింగ్ జరిగిందని ఆయన విమర్శించారు. ఎస్ఐఆర్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓట్లను దొంగతనం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రంలో ఎవరి ప్రభుత్వం ఉంది, ఎలక్షన్ కమిషన్ ఎవరికి అనుకూలంగా పనిచేస్తుందనే కనీస అవగాహన కూడా లేకుండా మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. అలాంటి వారు ప్రజాదరణ కలిగిన తమ ఎమ్మెల్యే కోరం కనకయ్య గురించి మాట్లాడటం సిగ్గుచేటని రాంబాబు వ్యాఖ్యానించారు. గత ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా హరిప్రియకు వచ్చిన మొత్తం ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్యకు వచ్చిన మెజార్టీ ఓట్లతో సమానమని గుర్తుచేశారు. ప్రజలు ఎవరి వైపు ఉన్నారో ఆ ఓట్ల శాతమే స్పష్టం చేస్తోందని, ఆ చేదు నిజాన్ని ఇప్పటికైనా గ్రహించాలని హితవు పలికారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి జెడ్పీ చైర్మన్‌గా ప్రజా సేవలోనే ఉన్న కనకయ్యను విమర్శించే స్థాయి కేవలం పదేళ్ల రాజకీయ జీవితం ఉన్న హరిప్రియకు లేదన్నారు. ఇల్లందులో వంద పడకల ఆసుపత్రి తామే తెచ్చామని కేవలం పేపర్లపై చూపిస్తూ మాజీ ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని రాంబాబు విమర్శించారు. అయితే ఏ ప్రభుత్వ హయాంలో దానికి నిధులు వచ్చాయి, ఎవరి హయాంలో భూసేకరణ జరిగిందనే నిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. నియోజకవర్గంలో ఎవరు ఎలాంటి అభివృద్ధి చేశారో, ఎవరు ఎన్ని నిధులు తెచ్చారో ప్రజల సమక్షంలోనే తేల్చుకుందామని రాంబాబు సవాల్ విసిరారు. ఇందుకు సంబంధించి ఎక్కడైనా, ఎప్పుడైనా 'ప్రజా వేదిక'పై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కనకయ్యకు డీపీఆర్ గురించి తెలుసా అని ప్రశ్నిస్తున్న హరిప్రియ.. తమ హయాంలో సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ జరుగుతుంటే నిద్రమత్తులో చూస్తూ కూర్చున్నారా అని ప్రశ్నించారు. గార్ల రాంపురం బ్రిడ్జ్ విషయంలో హడావుడిగా 'ముగ్గురు అక్కలు' శంకుస్థాపన చేసినా పనులు పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యపై ఇకనైనా మాటలు జారితే తీవ్ర పరిణామాలు ఉంటాయని రాంబాబు గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
24 జూన్ 2026

# ఇల్లందు పోలీసుల 'రౌండప్': అక్రమ మద్యం దందాపై ఖాకీల సింహస్వప్నం

- వైన్స్ సిండికేట్ గుట్టురట్టు.. బెల్ట్ షాపుల తాట తీసేందుకు ఇల్లందు పోలీస్ యాక్షన్ ప్లాన్
- రాజకీయ అండతో రెచ్చిపోతే 'బెల్ట్' తీస్తాం..
- మద్యం మత్తులో గ్రామాల్లో గొడవలు చేస్తే ఉపేక్షించం.. గస్తీ ముమ్మరం చేసిన ఇల్లందు పోలీస్ యంత్రాంగం
- ఎమ్మార్పీ మర్చిపోయారు.. అదనపు బాదుడే లక్ష్యం.. వైన్స్ సిండికేట్ గుట్టురట్టు
- వైన్స్ ఖాళీ.. బెల్ట్ షాపులు ఫుల్.. బ్రాండెడ్ మద్యం ఎటు మళ్లుతోంది?
- రాజకీయ అండతోనే 'మద్యం' దందా?.. ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తడం వెనుక ఆంతర్యమేమిటి?

ఇల్లందు జూన్ 23 (జన సంఘర్షణ)

ఇల్లందు పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడికక్కడ వెలుస్తున్న అక్రమ మద్యం దుకాణాలు సామాన్య ప్రజల జీవితాలను, ముఖ్యంగా పేద కుటుంబాల ఆర్థిక స్థితిని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఈ అక్రమ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసేందుకు ఇల్లందు పోలీసులు రంగంలోకి దిగి తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇల్లందు పట్టణంలోని పలువురు వైన్స్ యజమానులు చట్టాన్ని లెక్కచేయకుండా ఒక సిండికేట్‌గా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి, ఒక పద్ధతి ప్రకారం బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ భారీగా లాభాలు గడించే వ్యూహానికి తెరతీశారు. ఈ వైన్స్ సిండికేట్ యజమానులు తామే స్వయంగా ఆటోలను ఏర్పాటు చేసి, తమ సొంత ఖర్చులతో మద్యం బాటిళ్లను నేరుగా బెల్ట్ షాపుల వద్దకు చేరవేస్తుండటం గమనార్హం. ఈ దందాలో ఎమ్మార్పీ ధర కంటే ప్రతి మద్యం బాటిల్‌పై రూ. 25 అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ నిర్వాహకులకు వైన్స్ షాపుల వారే విక్రయిస్తున్నారు. ఇక అక్కడి నుండి అదనపు ధరకు మద్యాన్ని కొనుగోలు చేస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకులు, ఆ భారాన్ని సామాన్య వినియోగదారులపై వేస్తున్నారు. గ్రామాల్లోని సామాన్య కూలీలకు, ప్రజలకు ఒక్కో మద్యం బాటిల్‌పై ఏకంగా రూ. 40 వరకు అదనంగా పెంచి విక్రయిస్తూ బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారు. మరో విచిత్రమైన విషయం ఏమిటంటే, ఇల్లందు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన వైన్ షాపులలో బ్రాండెడ్ మద్యం దొరకడం గగనంగా మారింది. వైన్స్ యజమానులు కావాలనే బ్రాండెడ్ మద్యం మొత్తాన్ని అక్రమ మార్గాల్లో బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. దీనివల్ల బ్రాండెడ్ మద్యం కావాలంటే సామాన్యులు తప్పనిసరిగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర చెల్లించి, బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఇల్లందు పట్టణంలోని ప్రతి వార్డులోనూ పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు వెలిశాయి. అలాగే మండలంలోని ఒక్కో గ్రామంలో కనీసం 10 నుండి 15 వరకు బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వీధి వీధికో బెల్ట్ దుకాణం తయారై, మద్యం మహమ్మారిని ప్రజల గుమ్మాల ముందుకు తెచ్చి పడేస్తున్నారు అక్రమార్కులు. ఇంత బహిరంగంగా, ప్రతి సందులోనూ అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వైన్స్ యజమానుల సిండికేట్ దందా అధికారుల కళ్లకు కనిపించడం లేదా? లేక మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారా? అని స్థానిక ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ మద్యం వ్యాపారం ఇంత జోరుగా సాగడానికి తెరవెనుక అధికార పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, ప్రజాప్రతినిధుల






అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వారి రాజకీయ బలంతోనే బెల్ట్ నిర్వాహకులు చట్టాన్ని లెక్కచేయకుండా రెచ్చిపోతున్నారు. అయితే ఈ అరాచకాలపై సమాచారం అందుకున్న ఇల్లందు పోలీసులు రంగంలోకి దిగి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగిస్తే "బెల్ట్ తీస్తాం" అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. పట్టణంలోని వైన్స్ షాపులను పోలీసులు రాత్రి 10 గంటలకే నిబంధనల ప్రకారం మూయించేస్తున్నారు. రాత్రి 10 గంటల తర్వాత బెల్ట్ షాపులలో మద్యం సిట్టింగులు ఏర్పాటు చేసినా, విక్రయాలు జరిపినా ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ నే ధ్యేయంగా పోలీసులు గత కొన్ని రోజుల నుండి పట్టణం మరియు మండల పరిధిలోని అనుమానాస్పద ప్రాంతాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. పోలీసులు ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ, బెల్ట్ నిర్వాహకులు తమ పంథా మార్చుకోకుండా పోలీసుల కన్నుగప్పి కిరాణా దుకాణాలు, చివరకు వైన్స్ షాపుల ఎదుట ఉండే బార్బర్ షాపులలో (క్షురకుల దుకాణాలు) కూడా రహస్యంగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. వైన్స్ షాపులు మూతపడిన తర్వాత, ఈ బెల్ట్ షాపుల హడావుడి మొదలవుతోంది. అర్ధరాత్రి 12 గంటలు దాటినా కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా విక్రయాలు జరుపుతూ, తాగుబోతులతో సిట్టింగులు వేయిస్తున్నారు. అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులు నడుస్తుండటంతో గ్రామాల్లో తాగుబోతుల గొడవలు పెరిగిపోతున్నాయి. మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, కుటుంబాలలో గృహ హింస పెరిగిపోవడం వంటి సంఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కష్టపడి సంపాదించిన కూలీ డబ్బుల మొత్తాన్ని సామాన్యులు ఈ బెల్ట్ షాపులకే తగలేస్తుండటంతో, పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి, నిత్యావసరాలు కూడా కొనలేక రోడ్డున పడే పరిస్థితి వస్తోంది. ఈ అక్రమ బెల్ట్ షాపుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న వయసు యువకులు, విద్యార్థులు కూడా మద్యానికి బానిసలుగా మారుతూ తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసుకుంటున్నారు. అయితే, ఈ అరాచకాలను అరికట్టడానికి ఇల్లందు పోలీసులు తీసుకుంటున్న గట్టి చర్యలను, రాత్రి వేళల్లో గస్తీ పెంచడాన్ని స్థానిక మహిళలు, పెద్దలు ఎంతగానో అభినందిస్తున్నారు. చట్టం అంటే భయం లేకుండా ప్రవర్తిస్తున్న బెల్ట్ నిర్వాహకులపై పోలీసులు మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు నిద్ర మత్తు వదిలి, క్షేత్రస్థాయిలో ఉన్న లూప్‌హోల్స్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం పోలీసులు మాత్రమే కాకుండా, ఎక్సైజ్ అధికారులు కూడా కఠినంగా వ్యవహరిస్తేనే ఈ సిండికేట్ దందాను పూర్తిగా రూపుమాపడం సాధ్యమవుతుంది. రాజకీయ అండదండలు చూసుకుని రెచ్చిపోతున్న వారిపై, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్స్ యజమానులపై లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటేనే ఇల్లందు పరిధిలో అక్రమ మద్యం దందాకు శాశ్వతంగా అడ్డుకట్ట పడుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# సర్కారు బడిలో కూతురిని చేర్పించి ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

- కార్పొరేట్‌కు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు: హెచ్‌ఎం ఎమ్. ఉమా శంకర్ ధీమా
- ఉపాధ్యాయుడు సురేందర్ నిర్ణయం అభినందనీయం.. జడ్పీహెచ్ఎస్ సుభాష్ నగర్ హెచ్‌ఎం ఉమా శంకర్ హర్షం
- ప్రైవేట్ వ్యామోహం వీడండి.. ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోండి: ఉపాధ్యాయుడి పిలుపు

ఇల్లందు జూన్ 23 (జన సంఘర్షణ)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, సర్కారు విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తీసుకున్న నిర్ణయం స్థానికంగా అభినందనలు అందుకుంటోంది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల వ్యామోహంలో పడి సామాన్యులు సైతం అప్పులపాలవుతున్న నేటి రోజుల్లో, తనే స్వయంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడై ఉండి తన కుమార్తెను సర్కారు బడిలోనే చేర్పించి సమాజానికి ఓ గొప్ప ఆదర్శంగా నిలిచారు. ఎమ్పీపీఎస్ సుదిమళ్ళ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చీమల సురేందర్, వృత్తి పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. ప్రభుత్వ విద్యపై ఉన్న పూర్తి నమ్మకంతో ఆయన తన కుమార్తె హర్షిని అమూల్యను ఇల్లందు స్థానిక జడ్పీహెచ్ఎస్ సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో ఆరో (6వ) తరగతిలో చేర్పించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడే తన బిడ్డను సర్కారు బడి బాట పట్టించడం పట్ల తోటి ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చేరికపై జడ్పీహెచ్ఎస్ సుభాష్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఉమా శంకర్ ప్రత్యేకంగా స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు అందుతున్నాయని, సబ్జెక్టు నిపుణులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా పాఠశాల రాణిస్తోందని హెచ్‌ఎం ఉమా శంకర్ ఎంతో గర్వంగా వెల్లడించారు. తమ పాఠశాల విద్యా విధానంపై, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యంపై నమ్మకంతో సుదిమళ్ళ పాఠశాల ఉపాధ్యాయుడు సురేందర్ తన కుమార్తెను ఇక్కడ చేర్పించడం తమకెంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలుగజేసిందని హెచ్‌ఎం ఎమ్. ఉమా శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సురేందర్ విద్యాభిమానాన్ని కొనియాడుతూ, ఆయనకు పాఠశాల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు చీమల సురేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు సమాజంలోనే అత్యంత ప్రతిభావంతులైన,



నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని గుర్తుచేశారు. తల్లిదండ్రులంతా ప్రైవేట్ పాఠశాలల వ్యామోహాన్ని వీడి, ప్రభుత్వ బడుల్లో ఉన్న వసతులను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడి చొరవ, దానికి సుభాష్ నగర్ హెచ్‌ఎం ఎమ్. ఉమా శంకర్ అందించిన ప్రోత్సాహం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇలాంటి నిర్ణయాలు ఎంతో దోహదపడతాయని, ప్రైవేట్ వైపు పరుగులు పెడుతున్న మిగతా తల్లిదండ్రులకు కూడా ఇదొక కనువిప్పు లాంటి సంఘటన అని తోటి ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశంసించారు.

# చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



- చట్టంపై అవగాహన కోసమే తెలుసుకోవడం కోసమే బుక్స్ పంపిణీ చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త దళిత సంఘ బహుజన సంఘం నాయకులు బంగారు సాయిలు....

కోటగిరి /జూన్23/(జన సంఘర్షణ)

భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ రచించిన గ్రంథాలు, చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, చట్టం గురించి ప్రజలలో అవగాహన కల్పించటం కోసం భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన గ్రంథపు బుక్కులను ప్రతి ఒక్కరికి చేరేలా చట్టంపై అవగాహన కల్పించేందుకు చట్టం గురించి తెలుసుకోవడం కోటగిరి మండల కేంద్రంలో బుక్కులు పంపిణీ చేసినట్టు ప్రముఖ సామాజిక కార్యకర్త దళిత సంఘం నాయకులు, బహుజన సంఘం నాయకులు బంగారు సాయిలు అన్నారు, ప్రతి ఒక్కరూ అన్ని మతాలకు సంబంధించిన బుక్కులు చదవడం పై ఉన్న శ్రద్ధ భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ రచించిన చట్టం బుక్కులపై శ్రద్ధ ఉంచి చదవాలని చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. అందులో భాగంగా బుక్కులను పంపిణీ చేస్తున్నట్టు ఇప్పటివరకు 50 వేలకు పైగా బుక్కులు పంపిణీ చేశానని ఇంకా బుక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఆయనతో పాటు దళిత సంఘం బహుజన సంఘం నాయకులు ఉన్నారు.

# గతంలో పనిచేసిన సీఐ శంకరయ్య సారు యాదికు వస్తున్నారా

- ట్రాఫిక్ జామ్ ప్రజల ఇక్కట్లు..




బోధన్/జూన్ 23/( జన సంఘర్షణ)

గతంలో బోధన్ పట్నంలో సిఐ శంకరయ్య పనిచేసినప్పుడు ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు ప్రధాన రహదారికి చుట్టుపక్కల ప్రధాన కూడలి వద్ద నిలబడకుండా ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వారు ఎప్పుడు కూడా రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు ఎలాంటి ఆటంకం కలకుండా శాంతి భద్రతలకు విఘాతం కలకుండా చూసేవారు అనేది అలాంటి సారు యాదికొస్తున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు చర్చలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం బోధన్ పట్టణంలో ప్రధాన రహదారి చుట్టుపక్కల వాహనాలు అస్తవ్యస్తంగా నిలబడి ఉండడం వల్ల వాహనాలు ప్రజలు ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రధాన కూడలి వద్ద అస్తవ్యస్తంగా ఉన్న వాహనాల నిలుపుదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇతర వాహన పదాలను తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని దీనిపై చర్యలు తీసుకోవడంలో కొంతమంది విఫలమవుతున్నారా అంటే అవుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నట్టు ప్రజలు చెబుతున్నారు. ఏది ఏమైనా సీఐ శంకరయ్య సారు యాదికొస్తున్నారని ఆయన ఉంటే ఇలా ఉండేది కాదని ప్రజలు అనుకుంటున్నట్టు చర్చలు జరుగుతున్నాయి.

# బోధన్‌లో ప్రైవేట్ స్కూళ్ల బుక్స్ మాఫియా.. కోట్ల రూపాయల దందా!

- నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంతో పాటు మండలాల్లో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నాయి.
- ఒకపక్కనేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్లో పిల్లలు చేరాలని చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి
- ఇది ఎంతవరకు నిజమో అబద్ధమో


బోధన్/జూన్ 23/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంతో పాటు వివిధ మండలల్లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలకు ప్రతి యేడు విద్యా సంవత్సరం వచ్చిందంటే చాలు కోట్ల రూపాయల వ్యాపారం సమాకురుస్తుంది. పేద ప్రజల అవసరల ను ఆసరాగా చేసుకుని ప్రైవేటు పాఠశాలల్లో ఉన్నత విద్యా కోసం పాఠశాల్లో చేర్పిస్తున్నారు. ప్రతి యేడు మాదిరిగా ఈ విద్యసంవత్సరానికి పుస్తకా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. పేదల నడ్డి విరుస్తూ ఆయా యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారంకు తెరలేపి కోట్లు గడిస్తున్నట్లు ఆరోపణలు వెళువెత్తుతున్నాయి. బోధన్ ప్రయివేట్ రెసిడెన్సీ యల్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలసిల్లాయ్. ముఖ్యంగా పేరుగాంచిన విద్యాసంస్థలతో పాటు మరికొన్ని పాఠశాలల్లో పుస్తక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. నిబంధనలు విరుద్ధంగా పుస్తకాలను తమ వద్దనే కొనుగోలు చేయాలని ఉక్కుములు జారీ చేస్తూ వ్యాపారంను కొనసాగిస్తున్నారు.

# కామారెడ్డి జిల్లా మద్నూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని

జుక్కల్ ఉమ్మడి మండలాలు/జూన్ 23/(జన సంఘర్షణ)



జుక్కల్. బిచ్కుంద. డోంగ్లి. కొడప్గల్ పెద్ద. అంగన్వాడి యూనియన్ లీడర్స్ కలిసి బిచ్కుంద మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్‌కి అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను ప్రస్తుతమున్న అంగన్వాడీలకే అప్పగించాలని ప్రీ ప్రైమరీ విద్యా వ్యవస్థ సవరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని. పిఏపీఎస్సీ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినోద్ పత్రం ఇవ్వడం జరిగింది.

# సభ్యత్వంలోనే కాదు రక్తదానంలో కూడా ముందంజలో రెడ్ క్రాస్ కామారెడ్డి

- రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి

కామారెడ్డి/ జూన్ 23/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా లింగాపూర్ వాటర్ చెందిన భూమని నర్సవ్వ (75) కు కాలు ఆపరేషన్ నిమిత్తమై బి నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ అత్యధిక సభ్యత్వ నమోదు లోనే కాకుండా అవసరం ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడం,తల సేమియా బాధిత చిన్నారులకు రక్తదాన శిబిరాలను నిర్వహించడం, జిల్లాకు చెందిన వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ వైద్యశాలలో ఉన్న వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేస్తూ ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలియజేశారు.అశోక్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులను నిర్వహించడమే కాకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని అందజేసిన ఆదర్శంగా నిలుస్తున్నారని గతంలో ఎన్నో సందర్భాల్లో గర్భిణీ మహిళల కోసం, వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, ప్రమాద బాధితులకు,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్న రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

## ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల రద్దుపై భారీ నిరసన - మానవహారం

- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

కొత్తగూడెంజిల్లా, కొత్తగూడెం, జూన్ 23(జనసంఘర్షణ ):




విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ..ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల రద్దు ఘటనలకు నిరసనగా డీసీసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన సభ, మానవహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం విద్యానగర్ కలనీ నుంచి సూపర్ బజార్ వరకు కార్యకర్తలు, కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో మానవహారం ఏర్పడి నిరసన తెలియజేశారు. "పేపర్ లీక్ దొంగలను అరెస్ట్ చేయాలి", "విద్యార్థుల కలలు కూల్చొద్దు","బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి" అంటూ నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే భారతరఫ్ చేయాలని కోరారు. సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న మోడీ, విద్యార్థులకు వెంటనే క్షమాపణ చెబుతూ, వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ ను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. "ప్రతి ఏటా ప్రశ్నాపత్రాలు లీకవడం, లక్షల మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివినా పరీక్షలు రద్దవడం దారుణం. ఇది విద్యా వ్యవస్థను నాశనం చేసే కుట్ర. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. లీకేజీ వెనుక ఉన్న మాఫియాను కఠినంగా శిక్షించాలి." "పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. వాళ్ల కష్టానికి తగ్గ ఫలితం ఇవ్వాలి. రద్దైన పరీక్షలు వెంటనే నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీసీటీవీ, స్ట్రాంగ్ రూమ్ భద్రత, కఠిన చట్టాలు అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రతి విద్యార్థికి అండగా మేమున్నాం అని భరోసా ఇచ్చారు.

## మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెను తలపించే విధంగా జులై రెండున జరిగే భూ పోరాటంకు జిల్లా నుంచి రైతులు తరలిరావాలి

- ఇప్పటి మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు వేముల భవాని పిలుపునిచ్చారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 23 (జన సంఘర్షణ)



మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెను తలపించే విదంగా ఉప్పల్ బగాయత్ లో జూలై 2వ తేదీన జరిగే భూ పోరాటంకు మెదక్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు , కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని టిఆర్ ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా టీఆరెఎస్ పార్టీ అధ్యక్షురాలు వేముల భవాని పిలుపు ఇచ్చారు. మెదక్ జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు ఆకాంక్షలను సాధించుకునే విధంగా టిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కష్టపడ్డ ఉద్యమకారులను గత ప్రభుత్వం ప్రస్తుతమున్న ప్రభుత్వంపట్టించుకోలేదన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారులను దృష్టిలో పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్ని వర్గాల వారికి న్యాయం చేయడం కోసం. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు.ప్రతి సమస్య మీద టిఆర్ ఎస్ పార్టీ అదినేత్రి ప్రశ్నించడం, సాధించడం ఆమె తత్వమన్నారు.టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన మొదటి నుంచి ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇస్తామని టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి చెప్పడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే ఉద్యమకారులకు ప్రార్థన చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రనికి మొదటి మహిళ ముఖ్యమంత్రి కవిత అవుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూ పోరాటల సభ్యులు, నాయకులు వేముల భవాని, శివ శంకర్ జిల్లా ఇంచార్జ్ రమేష్ గౌడ్ ఉద్యమ కారులు సాయిలు, నంద కిషోర్, నరేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

- బిఆర్ఎస్ నాయకులకు అరెస్ట్

బీర్కూర్/జూన్ 23/(జన సంఘర్షణ)





బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండల పోలీస్ స్టేషన్లో ఈరోజు మన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, అక్రమంగా అరెస్టు చేసి బీర్కూరు పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది. ఇలా ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేస్తావు రేవంత్ రెడ్డి దిక్కుమాలిని నీ పరిపాలన, చేతకాకపోతే దిగిపోవాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్టు అక్రమ అరెస్టులు చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. రైతులకు, యూరియా యాప్ ని, వెంటనే తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. గుర్తుపెట్టుకో మల్ల వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వం జై తెలంగాణ జై కేసీఆర్ జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో, పోతంగల్ మండలం మాజీ కోఆప్షన్ నెంబర్ హకీమ్, బీర్కూర్ సర్పంచ్, ధర్మ తేజ, బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు రాకతో గులాబీ జెండా జోష్

- హరీష్ రావు పర్యటనతో క్యాడర్లో జోష్
- ఆరు గ్యారెంటీలతో విప్లవం అయినా కాంగ్రెస్
- అశ్వారావుపేట నియోజకవర్గం గులాబీ జెండా ఎగరడం ఖాయం

జన సంఘర్షణ 23-6-2026





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన మరియు బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పల వెంకట రమణ పర్యవేక్షణలో జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే అతిథులుగా వద్దిరాజు రవిచంద్ర (రాజ్యసభ సభ్యులు), నామ నాగేశ్వరరావు (మాజీ పార్లమెంట్ సభ్యులు), పువ్వాడ అజయ్ కుమార్ (మాజీ మంత్రి), రేగ కాంతారావు (మాజీ జిల్లా అధ్యక్షులు(కొత్తగూడెం),మాజీ శాసనసభ్యులు), తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ, తెక్కెళ్లపల్లి రవీందర్ ఎమ్మెల్సీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్), తాటి వెంకటేశ్వర్లు (మాజీ శాసనసభ్యులు), ఏరోళ్ల శ్రీనివాస్ (రాష్ట్ర నాయకులు), దిండిగల్ రాజేంద్ర (మాజీ గ్రంథాలయ చైర్మన్), రాకేష్ రెడ్డి (కాంటెస్ట ఎమ్మెల్సీరాష్ట్ర నాయకులు), మానే రామకృష్ణ (భద్రాచలం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్), రాం ప్రసాద్ (భద్రాచలం నియోజకవర్గ నాయకులు), బొమ్మెర రామ్ మూర్తి, 5మండలాల ఎమ్మెల్యేలు,పార్టీ సభ్యత్వ నమోదు కోసం ఎంపికైన వారు మండల నాయకులు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హరీష్ రావు కామెంట్స్:-**

అచ్చంపేట నుండి అశ్వారావుపేట వరకు ఒకేమట కేసీఆర్ రావాలి. కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. కృతనాథకు ఆశకు పోటీ జరిగింది మనుషులం కదా ఆశ ను గెలిచారు. భట్టి విక్రమార్క రెచ్చిపోయి గ్యారెంటీ కార్డు పంచారు. ఏమైనీ హామీలు , ఏడాదికి మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్నారు. రైతులకు ఎగనామం. 29350కోట్లు బాకీ. ఈ నెల30న రేవంత్ డబ్బులు వేస్తాడంట. మీటింగ్ లు పెట్టి రేవంత్ రెడ్డి డబ్బులు వేస్తుండ్. రేవంత్ రెడ్డి మోసగాడు. రుణ మాఫీకు అన్ని దేవుళ్ళ సాక్షిగా డబ్బులు వేస్తానన్న వీడియోలు ప్రదర్శన. రుణమాఫీ ఎగొట్టాడు..భద్రాద్రి రామయ్య సాక్షిగా దేవుడినే మోసం చేసినాడు మనల్ని చేయడా. యాసంగి రైతుబంధు ఎగ్గొట్టారు. ఎందుకు ఆశీర్వదించాలి. రైతును మోసం చేసినందుకు ఆశీర్వాదించాల. పంట బీమా ఎవరికైనా వచ్చిందా అసెంబ్లీ సాక్షిగా మాటిచ్చి మోసం చేసినందుకా. యూరియా రెండే బస్తాలు ఇస్తారంట..యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టించినందుకు ఆశీర్వదించాలా. 33 రకాల నుండి 7రకాల సన్నబియ్యం రకాలకే బోనస్ ఇస్తా అన్నదుకా. క్వింటాకు కు 5కిలా తరుగు పెట్టారు. మధిరలో రుణమాఫీ చేయనందుకా, బోనస్ ,రైతు బంధు ఎక్కొట్టినందుకా , ఆశీర్వాద సభ పేరు మార్చుకోండి రైతు క్షమాపణ సభ అని పెట్టుకొండి. సీతారామ 80% పూర్తిచేసే.సకాలంలో గేట్లు ఎత్తకపోవటంతో కొట్టుకుపోయింది. మీ నిర్లక్ష్యం, మానవ తప్పిదం కారణంగా పెద్దవాగు కొట్టుకుపోయింది. ఒక్క ప్రాజెక్ట్ అయిన కట్టారా..మీ హయంలో. సీతారామ కూడా నిలిచిపోయింది. రైతు డిస్కం పెడతారంట..ఇప్పటివరకు అజూ౦ఎశ్రీ ఉంటుందట. రైతు మోటార్లకు సోలార్ పవర్ మాత్రమే ఇస్తారు. హైదరాబాద్ నుండి అశ్వారావుపేట వరకు 24గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. 7,8గంటలే సోలార్ పవర్ కరెంట్ ఇస్తా అంటున్నారు ఆలోచించండి. తండాలను పల్లెలను పంచాయతీలుగా మార్చాం. లక్షల రూపాయల ఎస్టివిద్యార్థులకు సాయం చేశాం. ఎంతమంది ఎస్టి విద్యార్థులకు సాయం చేశారనీ ప్రశ్నిస్తే.. ఈ 2న్నార 2750కోట్లు కేటాయించాం ఒక్కరూపాయి కూడా రిలీజ్ చేయలేదు. దళితబిడ్డలకు 5400కోట్లు ౦ఎ కార్పొరేషన్ కేటాయించడం.ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. బీసీ 1370కోట్లు..ఒక్కరూపాయి రిలీజ్ చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ లేక చదువులు ఆగాల్సిన పరిస్థితి. ముగ్గురు మంత్రులున్న ఒక్క పని జరగటం లేదు. కేసీఆర్ ప్రారంభించిన పని జరగట్లేదు. పొంగులేటి గ్రూపు లు.అశ్వారావుపేట మున్సిపాలిటీ కేసీఆర్ హయంలోనే పువ్వాడ హయాంలో 44కోట్లతో సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులు. రేవంత్ రెడ్డి మూడు శాఖలు గుండు సున్నా. ముగ్గురువమంత్రుల మూడు శాఖలు గుండు సున్నా. హోమ్ శాఖ మంత్రిగా ఫెయిల్. విద్యా శాఖ మంత్రిగా ఫెయిల్ . మున్సిపాల్ శాఖా మంత్రిగా కూడా ఫెయిల్. అబద్ధాలు చెప్పటంలో రైతులను మోసం చేయాలో పాస్. 45రోజుల్లో 9వేల రైతుబరోస ఇస్తా అన్నారు 2ఎకరాలకు మించని రైతు భరోసా. మధిరలో రేవంత్ రెడ్డి రైతు భరోసా పై నిలదీయాలి. అసెంబ్లీ ఇచ్చిన హామీలు పంటల బీమా పై మోసం. 29,350కోట్లు రైతు బంధు ఎగ్గొట్టారు. జూపల్లి చిన్నమేదడు చితికిపోయింది. ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బంది పెడుతున్నారు. చట్టానికి అతిక్రమించి ఒక్క కార్యకర్తను ఇబ్బంది పెట్టిన ఊరుకోవు. గతంలో రాష్ట్రాన్నీ బాగుచేశాం ఈసారి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన నాయకుల భరతం పడతాం. కరెంట్ రైతు,దళితులు బీసీలు,విద్యార్థులను కాంగ్రెస్ మోసం చేసింది. ఓడిపోయి ఇంట్లో కూర్చోలే..ప్రజా సమస్యలపై గొంతెత్తి పోరాటం చేస్తున్నాం.అధికారం అయిన ప్రతిపక్షమైన ప్రజలలో ఉన్నాం. మీ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదు. మహిళలను కోటీశ్వర్లను చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ఒక్కో మహిళకు 70వేలు బాకీ. జూబ్లీహిల్స్ లో 100కోట్లతో క్యాంప్ ఆఫీస్. ఒక్కరోజైనా ప్రజలను కలిశాడా. 16కోట్లతో ఇనుప కంచెల వేసుకున్నాడు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ మూటలు పంపిస్తావ్. అన్ని రాష్ట్రాల్లో అడ్వటైజ్మెంట్ ఇస్తారు ఇక్కడ డబ్బులు లేవంటాడు. లాక్డౌన్ లో రాష్ట్రానికి ఆదాయం లేదు కేసీఆర మాత్రం రాష్ట్రంలో అన్ని శాఖల అధికారులు జీతాలు ఆపైన రైతు బంధు అందించాడు. రేవంత్ రెడ్డి మనస్సు లేదు మనస్సు ఉంటే మార్గం ఉంటుంది. రేవంత్ కు కమీషన్ మీద మనస్సు తప్ప దళిత గిరిజనలపై మనస్సు లేదు. స్కీములు లేవు అన్ని స్కాం లే. కష్టపడదాం.. కేసీఆర్ మళ్ళీ తెచ్చుకుందాం. కష్టకాలంలో నిలబడ్డోదే నిజమైన కార్యకర్త. మీ ప్రతిష్ట గౌరవం నిలబడేలా పాలన ఉండబోతుంది.

## జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా మండలాల్లో యమ్ ఆర్ ఓ కు వినతి పత్రాలు అందచేసిన మండల జర్నలిస్టులు.
- జిల్లా కలెక్టర్, ఎస్పీకి మెదక్ జర్నలిస్టుల వినతిపత్రాలు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 23(జన సంఘర్షణ)





నార్సింగి మండల మన తెలంగాణ విలేకరి రాఘవేందర్‌పై జరిగిన దాడి ఘటనను మెదక్ జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బాధితునితో కలిసి మెదక్ జిల్లా జర్నలిస్టులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, టీయూడబ్ల్యూజె (143) జిల్లా నేత సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన అంశంపై వార్త ప్రచురించిన నేపథ్యంలో విలేకరి రాఘవేందర్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు వారు పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం జర్నలిస్టుల విధి అని, తమ వృత్తి బాధ్యతలను నిర్వర్తించే మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిందని, సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇటువంటి దాడులు జర్నలిస్టుల్లో భయాందోళనలు కలిగించడమే కాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రమాదం ఉందన్నారు. రాఘవేందర్‌పై జరిగిన దాడి ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.మీడియా ప్రతినిధుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉపేక్షించరాదని తెలిపారు. జర్నలిస్టులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తిమ్మన్నగారి శ్రీధర్, నాగరాజు శర్మ, ఫారుక్ హుస్సేన్, బొందుగుల నాగరాజు, ముప్వనవీన్, గోపాల్ గౌడ్,కామాటి కృష్ణ, లక్ష్మి నారాయణ, పాపన్నపేట శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, సందీప్, గోవర్ధన్ రెడ్డి, ఖయ్యుమ్, నీలం, చల్ల రాహుల్, రాఘవులు, మల్లేష్, కార్తీక్, శ్రీహరి, సంగమేష్, రహమాత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co